# బుమ్రా టీమిండియాకు దేవుడిచ్చిన వరం: అంబటి రాయుడు



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్‌లపై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. బుమ్రా టీమిండియాకు దేవుడిచ్చిన వరమని చెప్పిన రాయుడు.. సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్‌తో క్రికెటర్లందరికి పాఠాలు చెబుతున్నాడని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. వరుసగా 4 మ్యాచ్‌ల్లో విజయా సాధించింది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసిన బుమ్రా.. దాయాదీ పాకిస్థాన్‌తో జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందుకున్నాడు. అమెరికా జట్టుపై వికెట్లు తీయనప్పటికీ పొదుపుగా బౌలింగ్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో బుమ్రా నిప్పులు చెరిగాడు. 3 వికెట్లు పడొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా మొత్తం 8 వికెట్లు తీసాడు. అఫ్ఘాన్‌తో మ్యాచ్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. టాపార్డర్ విఫలమైన వేళ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 'బుమ్రా ఎప్పటిలాగే అద్భుతంగా రాణిస్తున్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించే సత్తా అతనికి ఉంది. బుమ్రా వరల్డ్ క్లాస్ పేసర్. భారత జట్టుకు దేవుడు ఇచ్చిన బహుమతి. భారత జట్టులో బుమ్రా ఉండటం భారతీయుల అదృష్టం.సూర్యకుమార్ యాదవ్ కూడా అద్భుతంగా ఆడారు. బ్యాటర్లందరికీ తన బ్యాటింగ్‌తో పాఠాలు చెబుతున్నాడు. ముఖ్యంగా స్లో వికెట్‌పై ఎలా ఆడాలో చూపిస్తున్నాడు. అతను ఫుట్‌వర్క్‌ను బాగా ఉపయోగించుకుంటున్నాడు. వరల్డ్ క్లాస్ స్పిన్నర్లను క్రీజుకు రెండు మీటర్ల దూరం ఉండి ఆడుతున్నాడు.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. సూపర్-8లో శుభారంభం చేసిన టీమిండియా.. మరికాసేపట్లో బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే టీమిండియా సెమీస్ బెర్త్ ఖరారు అవుతోంది. ఓడితే మాత్రం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుంది.

# టీ20 ప్రపంచకప్ 2024లో రాణించడం లేదు

## విరాట్ కోహ్లీపై కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అఫ్ఘానిస్థాన్‌పై విరాట్ పరుగులు చేసినా.. తనకు ఆనందంగా లేదన్నాడు. విలువైన పరుగులు చేసిన కోహ్లీ.. భారీ ఇన్నింగ్స్‌గా మలచకుండా ఔట్ కావడం తనను నిరాశపరిచిందన్నాడు. అయితే గత మ్యాచ్‌లతో పోలిస్తే మెరుగైన ఆట తీరును ప్రదర్శించాడని విక్రమ్ రాథోడ్ పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో పరుగుల వరద పారించిన కోహ్లీ.. టీ20 ప్రపంచకప్ 2024లో రాణించడం లేదు. 4 మ్యాచ్‌ల్లో కలిపి 29 పరుగులు మాత్రమే చేశాడు. అఫ్ఘాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 24 బంతుల్లో 24 పరుగులు చేశాడు. టీ20ల్లో తక్కువ స్ట్రైక్‌రేట్‌తో విరాట్ కోహ్లీ పరుగులు చేయడం సరైంది కాదనే అభిప్రాయం అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లలో నెలకొంది. నేడు సూపర్-8లో భాగంగా బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా విరాట్ భారీ ఇన్నింగ్స్ ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు. విక్రమ్ రాథోడ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాడు. 'అఫ్ఘానిస్థాన్‌పై విలువైన పరుగులు చేసిన కోహ్లీ.. భారీ ఇన్నింగ్స్‌గా మలచకుండా ఔట్ కావడం నాకు సంతోషంగా అనిపించలేదు. అయితే గత మ్యాచ్‌లతో పోలిస్తే మెరుగ్గా ఆడాడు. టీ20 ప్రపంచకప్‌లో సవాళ్లు విసిరే పిచ్‌లపై ఇలా ఆడటం కూడా మంచిదే. బంగ్లాపై విరాట్ మంచి ఇన్నింగ్స్ ఆడుతాడు' అని విక్రమ్ రాథోడ్ ధీమా వ్యక్తం చేశాడు.'భారత్‌లో ఎక్కువగా పరుగులు చేయని బ్యాటర్లు.. ఇక్కడ రాణించడం శుభ పరిణామం. రిషబ్ పంత్ టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడుతున్నాడు. ఇదే ఆటతీరును మిగతా మ్యాచుల్లోనూ కొనసాగిస్తాం. పిచ్ పరిస్థితులకు అనుగుణంగానే తుది జట్టు ఉంటుంది. అత్యుత్తమ టీమ్‌తోనే బరిలోకి దిగుతాం. అక్షర్ పటేల్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ రాణించడం సానుకూలాంశం. న్యూయార్క్‌లో దారుణమైన పిచ్‌లపై ఆడాం. ఇప్పుడు కరేబియన్‌లో కాస్త మెరుగైన మైదానాల్లో ఆడుతున్నాం. బంగ్లాను తక్కువగా అంచనా వేయడం లేదు. నాణ్యమైన స్పిన్నర్లు ఆ జట్టు ఉన్నారు. టీ20 క్రికెట్‌లో ఏ జట్టైనా తీవ్రంగా పోటీనిస్తుంది. విజయం ఎప్పుడైనా తారుమారవుతుంది. పొట్టి క్రికెట్‌లో జాగ్రత్తగా ఉండాల్సిందే' అని భారత బ్యాటింగ్ కోచ్ చెప్పుకొచ్చాడు.

# 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ పై సౌతాఫ్రికా విజయం



టీ20 ప్రపంచకప్ 2024లో సౌతాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. సూపర్-8లో భాగంగా ఇంగ్లండ్‌తో శుక్రవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 7 పరుగుల తేడాతో గెలుపొందింది. సూపర్-8 పోరులో వరుసగా రెండో మ్యాచ్ గెలిచి సెమీస్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 163 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ క్వింటన్ డికాక్ ( 38 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 65) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. డేవిడ్ మిల్లర్ ( 28 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 43) విలువైన పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ (3/40) మూడు వికెట్లు తీయగా.. మోయిన్ అలీ, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 156 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్(37 బంతుల్లో 7 ఫోర్లతో 53), లియామ్ లివింగ్‌స్టోన్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33) పోరాడినా ఫలితం లేకపోయింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 14 పరుగులు అవసరమవ్వగా.. క్రీజులో సెట్ అయిన హ్యారీ బ్రూక్ ఉండటంతో విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అతను భారీ షాట్‌కు ప్రయత్నించగా.. మార్క్‌రమ్ వెనక్కి పరుగెత్తుతూ స్టన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత సామ్ కరన్ పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ ఉత్కంఠ పోరులో విజయం సాధించడంతో సౌతాఫ్రికా క్రికెటర్లు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయారు. సెమీస్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో విజయం దక్కడంతో కసిగా సంబరాలు చేసుకున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో గట్టిగా అరుస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.

# మరోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన సుమిత్ నాగల్




26 ఏళ్ల భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ నెట్‌వర్క్ లలో ప్రకటించారు. ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం చాలా సంతోషంగా ఉందని నాగల్ తెలిపాడు. 2024 పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా ఇది నాకు అత్యుత్తమ క్షణమని అధికారికంగా ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేసాడు. ఒలింపిక్ టార్గెట్ ప్రోగ్రామ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వల్ల నేను దీన్ని సాధించగలిగానని ఆయన ఆతెలిపారు. వారందరికీ చాలా ధన్యవాదాలు అంటూ ఎక్స్ లో పోస్ట్ చేశాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో, లియాండర్ పేస్ తర్వాత వరల్డ్ గేమ్స్‌లో వ్యక్తిగత ఈవెంట్‌లో గెలిచిన మొదటి భారతీయుడిగా నాగల్ చరిత్ర సృష్టించాడు. టోక్యో ఒలింపిక్స్ తొలి రౌండ్‌లో ఉజ్బెకిస్థాన్ కు చెందిన డెనిస్ ఇస్తోమిన్ ను ఓడించిన భారత స్టార్.. రెండో రౌండ్‌లో డేనియల్ మెద్వెదేవ్ చేతిలో ఓడిపోయాడు. 26 ఏళ్ల నాగల్ 2024 సీజన్ ప్రారంభం నుంచి మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్, ఇండియన్ వెల్స్ మాస్టర్స్, మోంటే కార్లో మాస్టర్స్, ఏటీపీ 1000 టోర్నమెంట్ లకు అర్హత సాధించారు. కాగా ప్యారిస్ గేమ్స్‌లో పురుషుల డబుల్స్ లో రోహన్ బోపన, ఎన్. శ్రీరామ్ బాలాజీ జోడీ ఆడనుంది.

# త్వరలో భారత్ మార్కెట్లోకి టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లు.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఏయే ఫోన్లను ఆవిష్కరిస్తామన్న సంగతి వెల్లడించలేదు కానీ టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లలో టెక్నో కమోన్ 30, టెక్నో కమోన్ 30 5జీ, టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు ఉంటాయని తెలుస్తున్నది. గత ఫిబ్రవరిలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్లను ఆవిష్కరించింది. ఈ నెలాఖరులో మార్కెట్లోకి కమోన్ 30 సిరీస్ ఫోన్లు వస్తాయని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ప్రకటించింది. టెక్నో కమోన్ 30 4జీ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ99 చిప్ సెట్, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్వోసీ చిప్ సెట్లతో రానున్నాయి. ఇక టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ఎస్వోసీ చిప్ సెట్లతో వస్తాయి. ఈ ఫోన్లన్నీ 70వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీలతో వస్తాయి.టెక్నో కమోన్ 30 4జీ, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్లు డ్యుయల్ రేర్ ఫ్లాష్ యూనిట్లతోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ తోపాటు 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి.టాప్ హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మద్దతుతోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అప్ టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, క్వాడ్ ఫ్లాష్ యూనిట్ తోపాటు 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. నాలుగు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాలు ఉంటాయి.

# న్యూ వర్షన్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లతోపాటు ఈ-త్రీ వీలర్ ఆవిష్కరణకు టీవీఎస్ రెడీ..!



చెన్నై కేంద్రంగా పని చేస్తున్న ఆటోమొబైల్ కంపెనీ 'టీవీఎస్ మోటార్ కంపెనీ' నూతన శ్రేణి టూ వీలర్స్, త్రీ వీలర్స్ ఆవిష్కరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ న్యూ వర్షన్లను ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో 'ఐక్యూబ్', 'ఐక్యూబ్ ఎస్', 'ఐక్యూబ్ ఎస్టీ' మార్కెట్లో లభిస్తున్నాయి.కొత్తగా ఆవిష్కరించే ఐక్యూబ్ న్యూ వర్షన్ స్కూటర్లలో వేర్వేరు బ్యాటరీ కెపాసిటీ, వేర్వేరు ధరల ఆప్షన్లలో ఉంటాయి. వాటి ఆవిష్కరణకు టీవీఎస్ మోటార్ కంపెనీ ఎటువంటి టైంలైన్ ప్రకటించలేదు. కొత్తగా ప్రదర్శించిన ఎలక్ట్రిక్ త్రీ వీలర్ (ఈ3డబ్ల్యూ).. డెవలప్ మెంట్ అడ్వాన్స్ దశలో ఉందని తెలిపింది. ఈ ఏడాది భారత్ మార్కెట్ తోపాటు పలు దేశాల్లో ఆవిష్కరిస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.1100-1200 కోట్లు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికలు రూపొందించింది. కొత్త ఉత్పత్తుల కోసం సుమారు రూ.1000 కోట్ల నిధులు కేటాయించింది. గతేడాది టీవీఎస్ మోటార్ 'ఎక్స్' ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించింది. త్వరలో వాటి డెలివరీ ప్రారంభం కానున్నది.

# ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సిబ్బంది సమ్మె విరమణ.. ఏం జరిగిందంటే..?!




టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఏఐఎక్స్) సిబ్బంది సమ్మె విరమించారు. అనారోగ్య కారణాల పేరిట దాదాపు 300 మంది ఉద్యోగులు రెండు రోజులుగా మూకుమ్మడి సెలవులు పెట్టడాన్ని ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై 25 మంది సిబ్బందిని తొలగిస్తామన్న ఏఐఎక్స్.. మరి కొంత మందికి ఉద్వాసన తప్పదని హెచ్చరికలు జారీ చేయడంతో ఉద్యోగులు తమ ఆందోళన విరమించుకున్నట్లు సమాచారం. దీంతో సిబ్బంది తొల గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామని, వారిపై నమోదైన కేసులు సమీక్షిస్తామని ఏఐఎక్స్ అంగీకరించినట్లుగా తెలియవచ్చింది.

యాజమా న్యం తీరుపై అసంతృప్తితో ఉన్న సిబ్బంది సుమారు 300 మంది మూకు మ్మడి సెలవులు పెట్టడంతో ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ (ఏఐఎక్స్) వందల్లో విమాన సర్వీసులు రద్దు చేయడంతో వేల మంది ప్రయాణికులు ఇబ్బందుల పాలయ్యారు.

# మెప్పించని బీపీసీఎల్.. తగ్గిన మార్చి నికర లాభం.. ఎందుకంటే..?!




కేంద్ర ప్రభుత్వ రంగ చమురు సంస్థ బీపీసీఎల్ గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం నికర లాభాలు 35 శాతం తగ్గిపోయాయి. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.6,478 కోట్ల నికర లాభం గడిస్తే, గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నికర లాభం రూ.4, 224 కోట్లకు పరిమితమైంది. మార్కెట్ వర్గాలు బీపీసీఎల్ రూ.5,325 కోట్ల నికర లాభం గడిస్తుందని అంచనా వేశా యి. అయితే 1:1 నిష్పత్తి కింద ప్రతి వాటాదారుడికి బోనస్ ఇవ్వాలని బీపీసీ ఎల్ నిర్ణయించింది. అంటే ఇప్పటికే ఇన్వెస్టర్లుగా కొనసాగుతున్న వారికి అదనంగా మరో షేర్ కేటాయిస్తారు. బీపీసీఎల్ కంపెనీ ఆదాయం స్వల్పంగా తగ్గి రూ.1.33 లక్షల కోట్ల నుంచి రూ.1.32 లక్షల కోట్లకు పడిపోయింది. ప్రతిపాదిత బోనస్ చెల్లింపునకు జూన్ 22 రికార్డు తేదీగా నిర్ణయించింది.